అరుణతార

కథలు సంకలనం: 32

# పురుడు

మరికొన్ని కథలు • 2003



తొలి ప్రచురణ : ఆగస్టు, 2018

ముఖచిత్రం : రాజు ఈపూరి

*ప్రచురణ*
**చరిత**
12-13-830/13/బి, ఫ్లాట్ నెం.103,
ఎస్.ఎస్.ఆర్. అపార్ట్‌మెంట్స్,
గోకుల్‌నగర్, తార్నాక,
సికింద్రాబాద్ - 500 017.
ఫోన్ : 9866559867

*ప్రతులకు*
నవోదయ బుక్‌హౌస్, హైదరాబాదు.
ఫోన్ : 040-24652387
అనేక బుక్‌స్టాల్, విజయవాడ.
ఫోన్ : 8977493465

***వెల రూ. 30/-***

*ముద్రణ*
చరిత ఇంప్రెషన్స్
హైదరాబాద్ - 500 020.

# కథల సూచిక...


| | | | |
|---|---|---|---|
| 1. | ఏటకొాడవల్లాట | - ఎస్. నాగరాజు | 7 |
| 2. | పురుడు | - ఇనాయతుల్లా | 26 |
| 3. | దొాన | - నల్లూరి రుక్మిణి | 37 |
| 4. | అమ్మ చదువు | - బుద్ధి యజ్ఞమూర్తి | 50 |
| 5. | పబేటు వొాల | - వడ్డెబోయిన శ్రీనివాస్ | 60 |
| 6. | కథ పాతదే... కానీ | - నల్లూరి రుక్మిణి | 66 |
| 7. | ఎండ్ ఆఫ్ డేస్ | - ప్రశాంత్ | 77 |
| 8. | బీటలెత్తిన బీళ్ల శోకం | - నల్లూరి రుక్మిణి | 82 |

# ఏటకొడవల్లాట

ఎస్. నాగరాజు

"ఒరేయ్... బుగ్గన్నా! రేపు యీ సంగతి పేపర్లో పడతది. రమణారెడ్డి మధ్యలోనే పరీచ్చలు రాయకుండా వూరికొస్తాడేమో, ఆదల బెదుల నీవు పయానమైపోయి... రమనారెడ్డికి తోడుండు. ఆయిన్ని కొదువ పరీచ్చలు రాసే వరకు వూరికి రావద్దని చెప్పురా... యీ శవాలను కాల్చడం, గీల్చడం నేను చూసుకుంటాలే... బుగ్గన్నలె... లేసిపో... బెర-బెరపో..." అని శవాల కాడ కూచ్చోనున్న పెద్ద గాసగాడు బుగ్గన్నకు డబ్బులిచ్చి, దుఃఖాన్ని దిగమింగుకొని, కోపంగా చెప్పి పంపింది రమణారెడ్డి తల్లి లచ్చుమ్మ.

"సరే... రొడ్డమ్మా!" అని తల వూకొట్టి రమణారెడ్డి రూమ్ కాడ ప్రత్యక్షమయ్యాడు గాసగాడు.

ఊళ్లో ఏం జరిగింది వివరించనీక రాలేదు గాసగాడు.

చంద్రారెడ్డి, రమణారెడ్డి కుటుంబాల నడుమ వాళ్ల జడబ్బల కాడ్నించి లిగాడీలు పడి బలపడుతూ వచ్చాయి. అదంతా రమణారెడ్డికి మతికొచ్చినప్పట్నించి ఉన్నదే.

రమణారెడ్డి జేజబ్బ రామిరెడ్డి. ఆయన పెద్ద కొడుకు సుబ్బారెడ్డి పిలగాడే రమణారెడ్డి. బంగునూరులోనే ఆయనది పెద్ద కుటుంబం. రెండు గాండ్ల సేద్యం. రామిరెడ్డికి నలుగురు కొడుకులు, కోడండ్లు, వాళ్ల పిల్లలూ. రమణారెడ్డి గవర్నమెంటు డిగ్రీ కాలేజిలో బి.ఎ. ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. పసితనంలో

పాలబుగ్గల మీది నురుగు పోలేదు. బుద్ధి గల్గినోనిలా కనపడుతుంటాడు. గొప్ప ధైర్యం గలవాడైనా దుర్మార్గం పనుల్లో ఒకటి కూడా అనుభవం లేనోడు.

"నీసు ముక్కుకు వంద గద్దలు... ఏ నిధులు ఊరిలోకొచ్చినా ప్రెసిడెంటు, జడ్.పి.టి.సి., యం.పి.టి.సి., యం.యల్.ఎ. వాటాలు. అవి ఎవరి భాగాలు వాల్లకు సకరమంగా పోకుంటే....? గొడవలూ, కొట్టాటలూ, నర్కోవడాలూ. ఆ కొట్లాటలు, నర్కోవడాలు నాకేల, బాగా చదువుకొని గజిటెడ్ వుజ్జోగం చేస్తే ఎట్లుంటాది...?" అని ఆలోచించి ఊళ్లోని రాజకీయాలు వొద్దని చదువు మీదనే శ్రద్ధ పెట్టినాడు.

"ఉజ్జోగం రాకుంటే మాయె... యవసాయానికంటే.. పెద్దదా వుజ్జోగం...!" అని వ్యవసాయమో, యాపారమో చేసి పైపైకి ఎదగాలని కూడా అనుకుంటారు.

ఊళ్లో నాయనను, ముగ్గురు చిన్నాయనలను అవతలి పార్టీ చంపిందని తెల్సి విల విల్లాడిపోయాడు. అయినా పరీక్షలు అన్నీ రాసి నిదానంగా ఊరి బసెక్కాడు.

✠ ✠ ✠

ఉగాది. చంద్రారెడ్డి వీరభద్రుని గుడ్లో వుట్ల స్తంభాన్ని నిలబెట్టిస్తున్నాడు. ఊరినిండా జనం. పెద్ద సంబరం జరుగుతుందని పిల్లా, జల్లా, కొత్తా, పాతా చుట్టాలను తోలుకొచ్చుకున్నారు.

రమణారెడ్డి ఊర్లో బస్సు దిగినాడు. కండ్లను ఏళ్లతో సుతారగా వొత్తుకుని కర్చీపుతో ముఖాన్ని బరబర రుద్దుకున్నాడు. దుస్తులు యిదిలించుకొని ఇంటిదారి పట్టినాడు. నాయన గుర్తుకొచ్చి అడుగులు వొనికినాయి. గుండె దడ, దడమని కొట్టికుంటుంది. తల్లి ఎట్లుంటాదో...? అనుకుంటూ నడుస్తున్నాడు. రమణారెడ్డిని జాగ్రత్తగా అనుసరిస్తూ పోతున్నాడు గాసగాడు.

"వాన్నప్పుడు బలెకొట్టినామా...! మల్లా చంద్రారెడ్డన్న కల్లు కంట్రాక్టు జోలిపోకుండా...!'' అని రమేష్‌గౌడుని కొట్టిన సంగతి సంబరంగా వివరించుకుంటూ చంద్రారెడ్డి పక్కన ఉన్నారు అతని మంచులు.

ఎన్నాల్ల నుంచో కొట్టాలనుకున్న రమేష్ గౌడును కొట్టినందుకు వాల్ల చేతుల్లో పట్టురు కట్టెలు, నోటిలోని బీడీలు, మీసాలు, పిక్కల కండలు పొంగి సంతోషంగా ఎల్గిపోతున్నాయి. బీడీల ముక్కల పొగ వుశారుగా మొగాలను అల్లుకుంటుంది.

# పురుడు

ఇనాయతుల్లా

"జబీనక్క! ఇగో సూడు నా సేతులకు గోరింట బాగా పండిందా?" సద్ది సంచిని భుజానికేస్కుంటా రెండు అరచేతుల్ని చూపించింది మాలన్ బి.

"నీ మొగం, గోరంటాకు నీకెన్నడైనా ఎర్రగైందేమే! నీకు ఆకేసుకుంటే నోరూ ఎర్రగకాదు, గోరింట పెట్టుకుంటే సేతులూ ఎర్రగా కావు. కొంతమందికి అంతేనే. కుళ్లు, కుళ్లుబోతు మన్సలకు అంతే..." వెనక నడుస్తున్న చిట్టెక్క వెటకారంగా అనింది.

"సాలు సాల్లెయే సిట్టీ! సూసినంగాని, నీ కర్రె సేతులకు బలె ఎర్రగైతదిలే..." మూతి తిప్పుతూ అనింది మాలన్ బి.

"ఇగో సూడు నా సేతులకు ఎంత బాగా ఎర్రగైందో... ఇదేమన్నా నీ లెక్క పొదరు గోరింటాకు అనుకోండవా! అస్సలు సిస్సలు వర్జనాలు సెట్టు గోరింటాకే. నేను పెడితే గిడితే అట్లాంటి గోరింటే పెట్టుకుంటాగాని నీ లెక్క నాటురకం గోరింట పెట్టుకుంటననుకోండవా! అనా జబీనక్క!" జబీనక్క పక్క పక్కనే నడుస్తూ గబాగబా మాట్లాడేస్తోంది చిట్టెక్క.

జబీన్ మాత్రం ఇద్దరి మాటల్ని వింటూ ముసి ముసి నవ్వుల్తో నడుస్తోంది.

"సరేలే చిట్టెక్కా! ఎవరికి బాగా పండింటే వాల్లకు మంచి మొగుడొస్తాడంట. నీకు 'బాలకిస్న' లెక్క పట్నమాసం మొగుడొస్తాడు. దానికేమో సత్యనారాయణ లెక్క మొరటు మొగుడొస్తాడు" జబీన్ యిద్దరివైపు చూస్తూ చెప్పింది.

"పోక్కా! నీకెప్పుడూ పెండ్లి సింతనే" యిద్దరూ సిగ్గులొలక పోసినారు.

"ఏమే పెండ్లి మాటెత్తితేనే యిద్దరూ శానా వంకర్లు పోతుండరు. యింగ మొగుళ్లొస్తే ఎన్ని వయ్యారాలు పడతరో!" వెనక నడుస్తున్న వెంకమ్మత్త ఎత్తి పొడ్సింది.

"మా మామ వచ్చినప్పుడు నువ్వెన్ని వయారాలు పడినవో మరి" సిట్టెక్క వెంటనే అందుకుంది.

"అగో నీ నోటికి కొంచెం గూడా బద్రం లేదు. అత్తను నువ్వనొచ్చునేమే. సినంతరం, పెద్దంతరల్యాకుండ మాట్లాడతవ్. అది సరేగాని, మా పండక్కి నువ్వు గోరింటాకు పెట్టినవేమే?" మాలన్ బి తొందర తొందర నడుస్తూ అడిగింది.

"పీర్ల పండగ మీదీ మాదేందే. అది అందరిదీ. అందుకే మాయమ్మ గోరింటాకు పెట్టింది" సద్ది సంచి చేయి మారుస్తూ చెప్పింది సిట్టెక్క.

"అట్ల కాదులే! నిన్న సాయంత్రం, మీ మ్యానత్తా, మీ బావ అందరొచ్చినట్లుండిరి కదా! బావొచ్చినాడని గోరింటాకు పెట్టి, చెంప పిన్ను పెట్టి, బుగ్గ మీన కాటిక పెట్టి శానా సింగారంగా తయారైంది" మెల్లగా నడుస్తూ చెప్పింది జబీన్.

"బావొచ్చింటే కూలి కెందుకొస్తుండవే. ఇంటి కాడుండి మర్యాదలు చేయకుండా!" దీర్ఘాలు తీస్తు అడిగింది మాలన్.

"ఊ! ఇంగ సాల్లెయే! జబీనక్క అంటే నువ్వు గూడ అనేదేనా" బుంగ మూతిపెట్టింది చిట్టి.

"చిట్టెమ్మా! నీ మొగుడెవరమ్మా! ఎవడమ్మా వాడెవడమ్మా?" వెనక నుంచి వెంకమ్మత్త పాటందుకుంది. అందరూ కలసి ఆమెకు వంత పాడడం మొదలుపెట్టారు. చిట్టి రెండు చేతులు మొగానికి అడ్డం పెట్టుకొని గబాగబా నడుస్తోంది. ఉన్నట్టుండి "అమ్మా" అని గట్టిగా కేకేసింది వెనక నడుస్తున్న జబీన్. పాటాపి అందరూ ఆమె వైపే పరిగెత్తారు. జబీన్ కుడికాలి మెడిమె మాత్రం పైకెత్తి అట్లే నిలబడిపోయింది. ముఖంలో నెప్పి తాలూకు ముడుతలు కనిపిస్తున్నై. అందరూ ఆమె చుట్టు చేరారు. ఎంకమ్మత్త వెంటనే వెనుకనుండి పోయి "ఏదీ! అట్లనే పెట్టు కాలు. యబ్బో ! ఎంత పెద్ద పారంముల్లే! సన్నాసి కంప ఎప్పుడు బాటమీందనే ఏసింటారు ఈ కట్టె కచ్చే పిల్లలు. నువు గూడ కొంచెం సూసుకుంట నడ్వాలబ్బా" అనింది ముల్లు తీసి పారేస్తూ.

# అమ్మ చదువు

## బుద్ధి యజ్ఞమూర్తి

క్లాసురూము తలుపు దగ్గిర బసవయ్య – ఆఫీసు బాయ్. చప్పున మనసులో భయం, ధైర్యం కోసం కళ్లు మూసుకున్నా తెరిచాను. చంద్రమౌళి మాస్టారి వైపు దృష్టి పెట్టడానికి పెనుగులాట. "అర్జునుని తీర్థయాత్ర" పాఠాన్ని నాటకీయంగా చెప్పుకుపోతున్నాడు. తాను చేసిన ఓ పొరపాటు వల్ల తీర్థయాత్రలకి వెళ్లిన అర్జునుడు ఎట్లాంటి అనుభవాల్ని పొందాడన్నది పాఠ్యాంశం. నాకు సాహిత్యమంటే చాలా యిష్టం, ముఖ్యంగా పురాణ గాథలంటే. వాటిల్లో ఎన్నెన్ని అద్భుతాలు! (పెద్దయ్యాక వాటి అసలు రూపం తెలిసింది. అది వేరే సంగతి) అట్లాగే చంద్రమౌళి మాస్టారు పాఠాలన్నీ మనసుకి హత్తుకునేట్టు చెప్పడం ఆయన ప్రత్యేకత. ఐతే ఇప్పుడు... ఏవీ మనసుకే కాదు చెవికెక్కడా ఎక్కడం లేదు.

మాస్టారు తన ధోరణిలో తానుంటే క్లాసులో స్టూడెంట్లంతా బసవయ్య వైపు చూస్తున్నారు. మాస్టారు గమనించటం లేదు. తన ప్రపంచంలో తానున్నప్పుడు ఏమీ గమనించకపోవడం ఆయనకి మామూలు. పాఠం పూర్తయ్యింది. మాస్టారు అప్పుడు చూశాడు. స్టూడెంట్లు తనవంక చూడ్డం లేదని, తలుపు వంక చూస్తున్నారని. మాస్టారు ముఖంలో రంగులు మారుతున్నాయి. కోపం తన్నుకుంటా వచ్చేస్తోంది. అంతలో బసవయ్య "సార్" అంటూ పిలిచాడు.

మాస్టారు అటు తల తిప్పాడు. అంతదాకా రాయికి మల్లే నిల్చున్న బసవయ్య కదిలాడు. వచ్చి మాస్టారు చేతిలో ఏదో కాయితం పెట్టాడు.

మనసుని అదుపులో పెట్టుకుంటూ చూపుని నోట్స్ వంక మరల్చాను. మాస్టారు నా వంకే చూస్తున్నారని గ్రహింపు. "వాసూ ప్రిన్సిపాల్‌గారు పిలుస్తున్నారు. వెళ్లు.. ఆ ... నీ బ్యాగు కూడా తీసుకు పో" మాస్టారు.

బ్యాగు కూడా తీసుకుపోవాలా? తత్తరపాటు కుదురుకుంటూ 'అదంత సీరియస్ విషయం అయివుండదు' – మనసులో.

"ఈసారేదో పెద్ద ఉపద్రవమే వచ్చింటుంది" వెనక నుండి గంగిరెడ్డి గొంతు.

కళ్లల్లో నీళ్లు. గొప్ప కుటుంబం గంగిరెడ్డిది. వాడి తండ్రి యాభై ఎకరాల మాగాణికి ఆసామి. ఆయిల్ మిల్లులో కూడా భాగస్వామి. వాడికుంటే వుండొచ్చు, ఎందుకిట్లా ఎదుటివాళ్లని బాధపెట్టడం?

దిగులు నాలో. సతీష్ నా చేతిని పట్టుకున్నాడు. "పదరా.. నీ బ్యాగునే పట్టుకు వస్తా.."

అరుగు నిశ్శబ్దంగా వుంది. నడుస్తున్నాం.

"రాత్రి అమ్మని అసలు వొదిలి పెట్టి వుండాలనుకోలేదు" – నేను.

"బాధగా వుంది మీ అమ్మని తల్చుకుంటుంటే" – సతీష్.

"నేనంటే అమ్మకి చాలా యిష్టం. నాన్న పోయాక అమ్మకి మిగిలింది నేనొక్కణ్ణే."

"పోయినవారం చూశా. బాగానే వుందే" సతీష్.

వాడు మంచి మిత్రుడు. వాడొక్కడికే అన్నీ చెప్తాను. మిగతా వాళ్లు... దూరం నుండే అదో రకంగా... జాలిగానో, ఇంకో విధంగానో చూస్తుంటారు. గంగిరెడ్డి లాంటి కొంతమంది నవ్వుతుంటా వుంటారు నా స్థితికి. వాళ్ల మనస్తత్వానికి ఏమని పేరు పెడ్తే బాగుంటుందో? దయ్యపు మనస్తత్వమా, దయ్యం చాలా నయమేమో...

"ఖచ్చితంగా నిన్నేదో అయివుంటుంది. రాత్రి యింటికి వెళ్లాలనే అనుకున్నా. రాత్రిపూట నా అవసరం అమ్మకెక్కువ"

"వాసూ, నేను కూడా రానా" సతీష్.

"ఆ...." నాకిప్పుడు ఆసరా కావాలి. ఒక్కణ్ణే ఈ లోకాన్ని ఎట్లా ఎదుర్కోను? ప్రిన్సిపాల్ గది బయట నా క్లాసు మాస్టారు సాంబశివరావు నిల్చుని వున్నాడు.

మాస్టారుతో పాటు ప్రిన్సిపాల్ రూములోకి బిక్కు బిక్కుమంటూ అడుగుపెట్టా. ఎదురుగా కూర్చున్న ఒకాయనతో ప్రిన్సిపాల్‌గారు మాట్లాడు

# కథ పాతదే... కానీ

నల్లూరి రుక్మిణి

రోజులాగే ఆ రోజూ "నాయనమ్మా కథ చెప్పవూ!"... అంటూ పిల్లలిద్దరూ భారతమ్మ మంచం చుట్టూ చేరారు.

"రోజూ ఎన్ని కథలని చెప్పనర్రా... కొత్త కథలెక్కడనుండి వస్తాయి.."

"ఎందుకు చెప్పలేవ్ నానమ్మా... నీకు బోలెడన్ని కథలొచ్చు.. మీ స్కూల్లో పిల్లలకు చాలా చాలా కథలు చెప్పేదానివట కదా!... డాడీ చెప్పారులే... మాకూ చెప్పు నానమ్మా" స్మృతి గొడవ చెయ్యసాగింది.

సరే లేరా.. ఉండండి చెప్తానంటూ మంచం మీద నుండి లేచి సోఫాలో కూర్చుంది. పిల్లలిద్దరూ చెరో వైపూ చేరారు.

భారతమ్మ స్కూలు టీచరుగా రిటైరై వినుకొండ నుండి వచ్చి కొడుకు దగ్గర గుంటూర్లో వుంటోంది.

నిజానికి గుంటూరు వచ్చాక ఈ హడావిడి ప్రపంచం ఆమెకు ఉక్కిరిబిక్కిరిగా వుంది. వినుకొండ ఏరియాలోనే ఆమె సర్వీసంతా అయింది. పిల్లలిద్దరూ వినుకొండలోనే చదువుకుని డిగ్రీలు అయ్యాక ఉద్యోగాల కోసమంటూ వచ్చి ఇక్కడే పెళ్లిళ్లు చేసుకుని సెటిల్ అయ్యారు. భారతమ్మ పనిచేసిందంతా వెనకబడ్డ గ్రామాలే... అందుకే టౌన్ వాతావరణం అంతగా నచ్చదు.

తను పనిచేసిన షోలాయిపాలెం.... శావల్యాపురం... స్కూలూ ఇళ్లూ గుర్తుకొచ్చాయి.. మనసు కాసేపు రెపరెపలాడింది.

"అమ్మా... ఇన్నాళ్లూ ఒంటరిగా వున్నావు... రిటైరయ్యాక కూడా ఇంకెందుకూ..." తమ దగ్గరకు రమ్మని బలవంతం చేసినా... ఇన్నాళ్లుగా వస్తా.. వస్తా.. అంటూ జరిపిందే గాని.. వచ్చింది కాదు.

ఇన్నిసార్లు పిలిచినా రాకపోతే కొడుక్కి కోపమొస్తుంది పైగా... తనకూ వయసు మీదపడి... మనిషి తోడుంటే బావుండుననిపిస్తోంది... సరే చూద్దామంటూ ఇల్లు కదిలి వచ్చింది... ఎక్కడున్నా తన పెన్షన్ తనకు ఆసరా వుండనే వుంది కదా...

"ఏమిటి నానమ్మా... కథ చెప్తానని మంచంమీద నుండి లేచావ్.. మళ్లీ ఎటో ఆలోచిస్తున్నావు..." పిల్లలిద్దరూ సతాయించసాగారు.

"స్కూల్లో పిల్లలూ ఇంతే... సాయంకాలం అయిందంటే చాలు మీలాగే కథలూ కథలూ అంటూ అల్లరి చేసే వాళ్లనుకో!"

"మా స్కూల్లో కథలు చెప్పరు నానమ్మా... వాళ్లకసలు తెలుగే సరిగ్గా రాదూ... అయినా స్కూల్లో మాకు టైమెక్కడుంటుందీ... ఎప్పుడూ రుద్దటమే."

"నువ్వయితే కథలు బాగా చెప్తావు కదా.. అందుకే నిన్నడిగేది."

"సరే అయితే మధ్యలో విసిగించకుండా శ్రద్ధగా వినండి."

"చీమలు దూరని చిట్టడవి... కాకులు దూరని కారడవి.. సప్త సముద్రాల అవతల అంచున పెద్ద కీకారణ్యం.

"ఆ అడవిలో జింకలూ... మేకలూ... కుందేళ్లతో పాటూ పులి... సింహం... నక్కలూ... తోడేళ్లు... అన్నీ వుండేవి... అడవి అందరిదీ కదా... వేటికి ఇష్టమైనవి అవి తినేవి.. నీళ్లు తాగేవి... హాయిగా... స్వేచ్ఛగా... చెంగు చెంగునా ఎగురుతూ ఆడుకునేవి.. తన్నుకునేవి... పోట్లాడుకునేవి... మళ్లీ స్నేహంగా ఉండేవి..."

"ఎంత బావుంటుందో ఆడుకుంటుంటే... పెద్ద పెద్ద చెట్లుండేవా నానమ్మా"

"మరి అడవంటే పెద్ద పెద్ద చెట్లు ఎందుకుండవూ!.. టేకు చెట్లూ... మర్రి చెట్లూ... నేరేడు చెట్లు... కొండ మామిడి చెట్లూ! ఒకటేమిటి ఎన్నో చెట్లున్నాయి. మంచి వాసన వచ్చే గంథం చెట్లు కూడా వుంటాయి."

"మరి పూలుండవా నానమ్మా"

"ఎందుకుండవూ... అగ్నిపూలు... ఎంత బావుంటాయో సంపెంగలూ, మొగలిపూలూ.. ఎంత సువాసన!"

"ఇవన్నీ నువ్వెప్పుడు చూసేవు నానమ్మా?"

# ఎండ్ ఆఫ్ డేస్

ప్రశాంత్

ఆరోజు రానే వచ్చింది. సర్వరాజ్య బాలల సమావేశం నిమిత్తం తలలేని మొండాలు, మొండాలు లేని తలలూ, ఉట్టి కాళ్లు, ఉట్టి చేతులూ, ఇప్పటికీ శరీరంలోని లోహపు ముక్కలను, కాలి ఎండిపోయిన చర్మాన్ని తొలగించు కోవడానికి ప్రయత్నాలు చేస్తున్న వాళ్లు, కళ్లుపోయినా చదవ ప్రయత్నిస్తున్న వాళ్లు, కాళ్లు తెగిపోయినా కింది జన్మలో తమ ఇసుక రాజ్యంలో గొప్ప క్రీడ అయిన భూగోళం లాంటి బంతిని తన్నే ఆటను ఆడ ప్రయత్నిస్తున్న వాళ్లూ. ఇంకా నోట్లోనే ఉన్న అమ్మపాల రుచి గురించి, అమ్మ గురించి మాట్లాడుకుంటున్న వాళ్లూ వారి వారి స్థానాల్లో కూర్చున్నారు.

✠ ✠ ✠

అది అప్పుడప్పుడే ఏర్పడ్డ పిల్లల రాజ్యం. రాజు, సేనాధిపతి, సైనికులు అన్నట్లు కాకుండా అందరూ రాజులుగా ఏక కాలంలో అందరూ సైనికులుగా ఉన్న రాజ్యం అది. పిల్లికళ్ల తెల్లపిశాచి అంతంకై జరుగుతున్న సర్వరాజ్య బాలల సమావేశమది. నిజానికి ఆ సమావేశం రోజే ఇంకో ముఖ్యమైన దినమున్నది. అదే! ఇసుక ఎడారిలో తాము అధర్మ యుద్ధంలో మరణించిన రోజు. అయితే వాన్ని, ఆ తర్వాత పిల్లికళ్ల తెల్లపిశాచం ఓడించబడి, విశ్వ ప్రజానీకం ఒక్కొక్కరు ఒక్కసారి ఉరితీసారనీ, ఒక్కొక్కరు ఒక్కోసారి మండే నూనె బావుల్లో వేసారనీ కొత్తగా వచ్చిన రెండు చేతులూ మొండమూ లేని బుజ్జిగాడి తల చెప్పింది.

అయితే మరణించినవాడు ఈ లోకానికి రాకపోతాడా అనీ, వచ్చినా ఈ రాజ్యంలో మళ్లీ వాడి రాజ్యం ఏర్పడుతుందా? అన్న భయాలూ, అయినా ఆ పెద్దల రాజ్యంలో మన అమ్మా నాన్నలు, మన పెద్ద సైనికులు ఉన్నారు గదా! అన్న ధైర్యమూ ఈ రెండింటి తాలూకు ఘర్షణలు ఉన్నవి.

✠ ✠ ✠

పెద్దల రాజ్యంలోకి వేగుని పంపి శతృశేషపు జాడనూ, ఇసుక రాజ్యంలోని గొప్ప రాజును గురించి తెలుసుకోవాలన్న నిర్ణయం జరిగినది. సభలో తమ సోదర రాజు మాట్లాడటానికి ఉద్యుక్తుడౌతున్నాడు. ఉత్సుకతతో ఎదురు చూస్తున్నాయి తలలూ, మొండాలూ. అనుకున్న సమయానికి ఉపన్యాసం మొదలైంది.

"సోదర బాల్య ఆత్మలారా! పోయిన దశాబ్దన్నర కాలంలో భూతల యుద్ధంలో నేరుగా ఓడించలేని స్వర్ణ పిశాచ నగరపు శతృవు – దొంగ యుద్ధంలో మన వాళ్లను చంపాడు. మొన్నటికి మొన్న ఇంకా గాయాలు మానని మన మిత్రులు లక్షల్లో ఉన్నారు.

బహుశా! మన రాజ్య విస్తృతి ఇంకా పెరగవచ్చు. అయితే అంతకంటే ముఖ్యమైనదీ, సంతోషదాయకమైనదీ మనం మన ప్రజల, పిల్లి కళ్ల తెల్ల పిశాచానికి దాని అనుచరగణానికీ జరిగిన భీకర యుద్ధంలో పిశాచమూ, దాని నగరమూ తుత్తునీయలు గావింపబడ్డవి.

ప్రపంచ ప్రజలు మనను కీర్తిస్తూనే, గుర్తు చేసుకుంటూనే ఉంటారు.

కింది నుండి కొన్ని తలలు "ప్రజలకు జేజేలు", "పెద్దలకు జేజేలు" అని అరిచాయి. కొన్ని చేతులు ఆనందంతో పైకిలేచాయి. స్పందించడానికి ఏవీ లేని ఆత్మలు, మొండాలు, తెల్ల పిశాచాన్ని ఇంకా కసితో తిట్టుకున్నాయి. మళ్లీ మిత్రుడైన రాజు ప్రారంభించేడు.

"ప్రియమైన సోదర ఆత్మలారా!

మన సంతోష సమయాలు ఎప్పటికీ వుంటాయా?"

"ఉండాలి ఉండాలి" కింది నుండి తలలు అరుపులు. మళ్లీ ప్రారంభించాడు సోదర రాజు.

"ఈ మన రాజ్యంలో మన గాయాల్ని మాన్పుకుంటూ, బలమైన సైన్యాన్ని నిర్మించుకుంటున్న తరుణంలో తెల్ల పిశాచం అక్కడ మరణం పొంది ఇక్కడకు

# బీటలెత్తిన బీళ్ల శోకం

నల్లూరి రుక్మిణి

వాగులూ... వంకలూ... ఎండిపోయి... పిట్టలు తాగడానికి కూడా నీళ్లు కరువై... అరసకాడుతున్న జనం... బీటలువారిన నేలతల్లి... పచ్చదనం కనుచూపుమేర కానరాక ఎడారుల్లా మారిపోయిన పంట పొలాలు... డొక్కలు కరుచుకుపోయిన 'నాలి'లేక ఈడ్చుకులాడే గొడ్డుగోదా... చావుకూ, బతుక్కూ మధ్య ఊగిసలాటలో కాలం వెళ్లదీస్తున్న జనం.

అప్పటికి ఇరవై రోజుల పైబడి మూడు గేదెలను, జత ఎద్దులను తోలుకుని, తమ ఊరితో పాటు సుబ్బయ్య కూడా అడవిలో గడ్డిమోపు కోసం చింతలూరు మొగదలకు వచ్చాడు.

ఊళ్లల్లో రైతులు చూస్తూ చూస్తూ గొడ్లను చంపుకోలేక... ఎంతకో అంతకు అయిన కాడికి బెంగుళూరుకో, మద్రాసుకో అమ్మి వేస్తున్నారు. వేలు ఖరీదు చేసే పశువులను మేతలేక వందలకు వదులుకోవాల్సి రావడంతో రైతుల గుండెలు చెరువులవుతున్నాయి. అక్కడికీ ప్రతివాళ్లు అమ్ముకోవడానికి సిద్ధమవడంతో కొనేవాళ్ళ బేరాలు తక్కువ కావడంతో సంత సంతకూ తిరిగి అమ్ముకోవాల్సి వస్తోంది. రైతు ఇంత దిగజారిపోవడం తన కాలంలో చూడలేదు... కరువు కాలం వచ్చినా వూళ్లు వదిలిపోయింది లేదెప్పుడూ!... నిశ్శబ్దంగా... చీకటిగా వున్న ఆ నిశిరాత్రి సుబ్బయ్యకు గతమంతా కళ్లముందు కనబడసాగింది.

తన కొడుకులు, "ఊరొదిలి... ఎక్కడికో పోయి... నువ్వు చేసుకొచ్చేదేందీ?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Arunatara+Kathalu+Volume+32**

* * *